పనులు సకాలంలో చేయాలి

ముస్తాబాద్, జనవరి 2: మండలంలో జడ్పీ నిధులతో మంజూరైన పనులు సకాలంలో పూర్తి చేయాలని జడ్పీసీఈవో వినోద్ కుమార్ ఆదేశించారు. రామలక్ష్మణులపల్లె పాఠశాలలో జడ్పీ నిధులు రూ. 3 లక్షలతో నిర్మించిన టాయిలెట్ గదులను గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పురోగతి, పూర్తయిన పనుల వివరాలు తెలుసుకున్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

వేములవాడ, జనవరి 2: పట్టణంలోని గ్రంథాలయానికి వైద్యులు నాగ రమేశ్ గురువారం పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఉపయోగపడే 55 పుస్తకాలను అందజేసినట్లు చెప్పారు. అవసరమైతే మరిన్ని బుక్స్ కొనుగోలు చేసి ఇస్తానని తెలిపారు. ఇక్కడ గ్రంథాలయ అధికారి అనిత, యువకులు ఉన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE AT : KARIMNAGAR
O. S. NO. 598 OF 2022
Between:
Panuganti Kotaiah ...Plaintiff
And
Panuganti Madaiah and others ...Defendant
To,
D4) Panuganti Kavitha, D/o. late Ashaiah, aged 38 years, occupation: Agriculture, R/o. Deshaipalli, V/o. Boinpalli Mandal of Rajanna Siricilla district of Telangana state.
Please take notice that the above named plaintiff filed the suit for partition and separate possession of suit Schedule Property against you and 5 others. Several time Notices were issued to you but you avoided to receive the notices. Please take this notice that the case is posted to 07-01-2025 for your appearance before the court at 10-30 a.m.
Therefore you are hereby required to appear before the said court by person or through a pleader on 07-01-2025 at 10-30 a.m., failing which the matter will be decided Ex-parte.
// BY ORDER OF THE COURT //
Sd/- **Bojja Mahender,** Advocate
Vemulawada. Cell: 94930 49993, 81792 19862.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT : VEMULAWADA
O.S. No. 203 OF 2021
Between:
Mylarapu Srinivas and others ...Plaintiffs.
AND
Mylarapu Rajaiah & others ...Defendants
To,
Mylarapu Srinivas S/o not known, Age: 30 years, Occ: Agriculture, R/o Thippapoor Locality of Vemulawada Town and Mandal of Rajanna Sircilla District.
SUMMONS
Take notice that the above named plaintiffs have filed the above suit for partition and saparete possession in the suit schedule property and the above case is posted on 31-01-2025 for appearance.
So, if you have any interested, you may be appear personally or with counsel for your written statement before this court on 31-01-2025 at 10-30 A.M otherwise the above suit will be heard and determined as per law.
// BY THE ORDER OF THE COURT //
Sd/- **NERELLA THIRUMAL GOUD,** Advocate
Vemulawada. Cell: 98667 53752

నమస్తే తెలంగాణ CLASSIFIED
CHANGE OF NAME
★ I, **VANKDOTH SHANTHI, D/o. VANKDOTH KISHAN,** R/o. H.No. 4-197, LAXMITHANDA (vi), Mandal & Dist: SURYAPET, T.S-508376. Hereby state that i have chnaged my name as **LUNAVATH SHANTHI W/o. LUNAVATH HEMSINGH.** For all purposes.
NTK-00000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఆహార నాణ్యతలో రాజీపడొద్దు

- నిర్దేశిత మెనూ ప్రకారం కామన్ డైట్ అందించాలి
- స్టోర్, కిచెన్‌లలో పరిశుభ్రత పై దృష్టి పెట్టాలి
- విద్యార్థులకు ప్రతి నెలా హెల్త్ చెకప్ చేయించాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- కలెక్టరేట్‌లో రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ పర్యవేక్షణపై సమీక్ష

సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

హాజరైన వివిధ శాఖల అధికారులు

కలెక్టరేట్, జనవరి 2: గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్, కేజీబీవీలలో ఆహార నాణ్యత విషయంలో రాజీపడొద్దని, నిర్దేశిత మెనూ ప్రకారం కామన్ డైట్ అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ కేజీబీవీలను నిర్వహించాలని, ఎక్కడా ఇబ్బందులు రావద్దని సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ పర్యవేక్షణపై అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆయా పాఠశాలల్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు..? ఎంత మంది వంట మనుషులు పనిచేస్తున్నారు..? పారిశుధ్య సిబ్బంది, పిల్లల ఆరోగ్య సంరక్షణకు చేపడుతున్న చర్యలు, నాణ్యమైన భోజనం, తాగు నీటి సరఫరా, తదితర అంశాలపై చర్చించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లను ఇక నుంచి జిల్లా యంత్రాంగం నిత్యం పర్యవేక్షిస్తుందని చెప్పారు. కేజీబీవీల నిర్వహణను ఆయా మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పర్యవేక్షించాలని సూచించారు. బాలికా రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలలో మహిళా సిబ్బంది మాత్రమే పనిచేసేలా చూడాలని ఆదేశించారు. రెసిడెన్షియల్ స్కూళ్లు, ప్రభుత్వ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు హెల్త్ చెకప్ నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని, ప్రతి నెలా పరీక్షించాలని ఆదేశించారు. హాస్టళ్లలో పిల్లలకు అవసరమైన కనీస సదుపాయాలు కల్పించాలని, డార్మంటరీలో అవసరమైన మంచాలు, దుప్పట్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. డైనింగ్ ఏర్పాట్లు, పారిశుధ్య నిర్వహణ పక్కాగా ఉండాలని ఆదేశించారు. పిల్లల అకడమిక్ సంబంధించి గణితం, సైన్స్, ఆంగ్ల భాష పై అధికంగా శ్రద్ధ పెట్టాలని సూచించారు. స్టోర్ రూమ్, క్లీనింగ్ ఏరియా, వంట గది పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. గురుకులాలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీలలో పారిశుధ్య పర్యవేక్షణకు ఫార్మాట్ తయారు చేయాలని డీఈవోను ఆదేశించారు. ఆహార నాణ్యత అంశంలో వెనక్కి తగ్గవద్దని, ఒకసారి వినియోగించిన నూనె మరోసారి వాడొద్దని ఆదేశించారు. టీచర్ల కొరత ఎక్కడ ఉన్నా వెంటనే తెలియజేయాలని, పిల్లలు విద్యలో ఎక్కడా వెనుకపడవద్దని సూచించారు. కామన్ డైట్ ప్రకారం సరుకులు సరఫరా చేయకపోతే కాంట్రాక్టర్‌ను మార్చాలని సూచించారు. ఇక్కడ వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, డీఈవో జగన్మోహన్ రెడ్డి, ఎస్‌డీసీ రాధాబాయి, మండల ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో రాణించాలి

- డీఈవో జగన్‌మోహన్‌రెడ్డి

తెలంగాణ చౌక్, జనవరి 2: జాతీయస్థాయి చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని డీఈవో జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ నెల 3 నుంచి 6వరకు మధ్యప్రదేశ్‌లోని భూపాల్‌నగర్‌లో జరిగే పోటీలకు ఎంపికైన గంభీరావుపేట మండలం దమ్మన్నపేట స్కూల్ పదో తరగతి విద్యార్థిని పొన్నాల వినీల, గైడ్ టీచర్ సంపత్‌కుమార్‌ను గురువారం అభినందించి, ఆయన మాట్లాడారు. మహిళలు పీరియడ్స్ సమయంలో సకాలంలో ప్యాడ్స్ చేంజ్ చేసుకోవాలని గుర్తుచేసేందుకు చేతికి గడియారం రూపంలో ధరించేలా 'రుతుబంధన్' నమూనా తయారు చేసినందుకుగాను వినీల జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. కాగా, విద్యార్థినిని డీఎస్‌వో దేవయ్య, హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు ప్రత్యేకంగా అభినందించారు.

విజయవంతం చేయండి

కలెక్టరేట్, జనవరి 2: సంగారెడ్డిలో ఈ నెల 25 నుంచి 28 దాకా జరిగే సీపీఎం రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముశం రమేశ్ పిలుపునిచ్చారు. గురువారం సిరిసిల్లలోని బీవై నగర్ అమృతాల్ శుక్లా కార్మిక భవనంలో మహా సభల కరపత్రాన్ని ఆవిష్కరించి, మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల పక్షాన, కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం పోరాడే పార్టీ మహాసభల విజయవంతానికి అన్నివర్గాల ప్రజలు తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదన్నారు. రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి ఏడాది పూర్తయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకుండా ప్రజలను మోసం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో బడుగు, బలహీన, కార్మిక, కర్షక, అన్ని వర్గాల సమస్యలపై పోరాడేందుకు రాష్ట్ర మహాసభలు వేదిక కానున్నాయని అభిప్రాయపడ్డారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు లు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, అన్నల్‌దాస్ గణేశ్, ఎలిగేటి రాజశేఖర్, దాసరి రూప, లక్ష్మీరాజం, పోచమల్లు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

కలెక్టరేట్, జనవరి 2: నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు రెవెన్యూ కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్‌ను గురువారం జిల్లా అధికారులు, టీఎన్‌జీవో అధికారుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు అధ్యక్షులు సమరసేన, సెక్రటరీ జబీ, శ్రీకాంత్, చంద్రకళ, సాగర్, వరుణ్, భాగ్యలక్ష్మి, వినయ్ ఉన్నారు.

ఇంటింటా వైద్య పరీక్షలు

- 'నమస్తే' కథనానికి స్పందన

గ్రామస్తులతో మాట్లాడుతున్న వైద్యాధికారి వేణుమాధవ్

కోనరావుపేట, జనవరి 2: మండల కేంద్రంలో వైద్యులు ఇంటింటా పరీక్షలు చేశారు. ఇటీవల డెంగీ బారిన పడి ఒకరు మృతి చెందగా, మరికొందరు విషజ్వరాల బారిన పడి దవాఖానల్లో చికిత్స పొందుతున్నారని ఇటీవల 'నమస్తే'తో కథనం ప్రచురితం కాగా, వైద్యాధికారులు స్పందించారు. గురువారం ఇంటింటా తిరుగుతూ రక్త పరీక్షలను చేశారు. ఆందోళన వద్దని తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి వేణుమాధవ్ సూచించారు. జ్వరంతో బాధపడుతున్న వారు నేరుగా పీహెచ్‌సీకి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

ఇల్లంతకుంట రూరల్, జనవరి 2: దాచారం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని జక్కుల అనూష(18) ఆత్మహత్య చేసుకున్నది. అనూష తంగళ్లపల్లి మండలం బద్దినపల్లి గురుకుల పాఠశాలలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నది. మూడు రోజుల క్రితమే గురుకుల స్కూల్ నుంచి ఇంటికి వచ్చింది. అయితే ఆరోగ్యం బాగుపడకపోవడంతో మనస్తాపం చెంది ప్యాన్‌కు ఉరేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ శ్రీకాంత్ పరిశీలించారు. అనూష తండ్రి నాగరాజు గల్ఫ్ దేశంలో ఉండగా, తల్లి శోభ, సోదరి రోజా స్వగ్రామంలో ఉంటున్నారు. అనూష ఆత్మహత్యకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా, ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ తెలిపారు.

పెండింగ్ బిల్లులు ఇప్పించండి

- ఎమ్మెల్సీ కవితకు మాజీ సర్పంచుల వినతి

ఎమ్మెల్సీ కవితకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ సర్పంచులు

చందుర్తి, జనవరి 2: ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తమ పెండింగ్ బిల్లులు ఇప్పించాలని మాజీ సర్పంచుల జేఏసీ నాయకులు ఎమ్మెల్సీ కవితకు విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాదులోని ఎమ్మెల్సీ నివాసంలో ఆమెను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా పెండింగ్ బిల్లులు చెల్లించకుండా తమపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని వాపోయారు. గ్రామాల్లో ప్రజలు, వివిధ పార్టీలు, సంఘాల, సామాజిక ఉద్యమకారులతో నిర్వహించే కార్యక్రమాలకు మద్దతు తెలిపాలని కోరారు. ఇక్కడ రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపల్లి కరుణాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నమనేని స్వయం ప్రభ, జిల్లా అధ్యక్షుడు దుమ్ము అంజయ్య, తదితరులు ఉన్నారు.

నూతనోత్సాహంతో ముందుకు సాగుదాం

మాట్లాడుతున్న కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

గంభీరావుపేట, జనవరి 2: కొత్త ఏడాదిలో సరికొత్త ఆశయాలు పెట్టుకొని, నూతన ఉత్సాహంతో ముందుకు సాగాలని కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సూచించారు. మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం వద్ద గురువారం సంఘ సభ్యులు, నేతలతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై, మాట్లాడారు. సరైన లక్ష్యాలతో ఒకరినొకరు ఐకమత్యంతో ఉన్నప్పుడు సాధించలేని ఏదీ ఉండదని పేర్కొన్నారు. అనంతరం లింగన్నపేటలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య బావ దశ దినకర్మలో కొండూరి పాల్గొని చిత్ర పటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మాజీ సర్పంచ్ రాజు, నేతలు లింగన్నగారి దయాకర్ రావు, గంధ్యాడపు రాజు, కమలాకర్‌రెడ్డి, ఎగదండి స్వామి, రాజ నర్సు, వహీద్, నాగరాజుగౌడ్, మీను, నర్సింహులు, నర్సింగ రావు తదితరులు ఉన్నారు.

కాలేజీల్లో మధ్యాహ్న భోజనం అందించాలి

నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వేములవాడ, జనవరి 2: ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వేములవాడ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎదుట నిరసన తెలిపి, మాట్లాడారు. ప్రభుత్వ కాలేజీల్లో చదువుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి పేద పిల్లలు వస్తుంటారని చెప్పారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా అభ్యసిస్తూ అర్ధాకలితో అలమటిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఇక్కడ వేములవాడ డివిజన్ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు సాయి, కార్యదర్శి రేగుల శివ, ఉపాధ్యక్షులు నవీన్,భారత్, సహాయ కార్యదర్శులు చరణ్, తేజ ఉన్నారు.

ఇంకా దొరకని చిన్నారి ఆచూకీ

- పోలీసుల ముమ్మర అన్వేషణ
- ఐదు రోజులుగా శ్రమిస్తున్న మూడు బృందాలు
- సీసీ పుటేజీలు క్షుణ్ణంగా పరిశీలన
- పలు కెమెరాలు పనిచేయకపోవడంపై అసహనం

వేములవాడ, జనవరి 2: ఆలయ పరిసరాల్లో మిస్సయిన నాలుగేండ్ల బాలిక అద్విత కోసం పోలీసుల అన్వేషణ కొనసాగుతున్నది. టాస్క్ ఫోర్స్ సీఐ సదన్ కుమార్, ఇద్దరు ఆర్ఎస్ఐలు, ఆరుగురు పోలీసులతో కలిపి ఎస్పీ అఖిల్ మహాజన్ స్వయంగా కేసును పర్యవేక్షిస్తుండగా, ఆలయ పరిసరాల్లోని 42 సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. ఐదు రోజులుగా మూడు బృందాలుగా జల్లెడ పడుతున్నప్పటికీ, విచారణ గుడిమెట్లు దిగడం లేదని తెలుస్తోంది. గత డిసెంబర్ 22, 23న ఆలయ పరిసరాల్లో లడ్డూ ప్రసాదాల కౌంటర్ వద్ద తల్లి లాస్యతో కలిసి చిన్నారి తిరిగినట్లు పోలీసులు గుర్తించారు. కానీ ఆ తర్వాత అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లిందో సీసీ కెమెరాల్లో రికార్డు కాకపోవడం పోలీసులకు సవాల్‌గా మారింది. అయితే చిన్నారి తల్లి మరో మహిళతో మాట్లాడుతున్న దృశ్యాలు కనిపిస్తున్నప్పటికీ పాప మాత్రం లడ్డూ కౌంటర్ వద్దే తిరిగినట్లు నిర్ధారణకు వచ్చిన పోలీసులు, అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లిందనే విషయమై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

కెమెరాల పనితీరుపై పోలీసుల అసహనం

బాలిక ఆచూకీ కోసం అన్వేషిస్తున్న పోలీసులకు ఆలయ పరిసరాల్లో కెమెరాల పనితీరు అసహనానికి గురిచేస్తోంది. మొత్తం 42 కెమెరాలు ఉండగా, కొన్ని పనిచేయడం లేదని అంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఆలయంలో ఇలా కెమెరాలు పనిచేయకపోవడమనేది చిన్న విషయం కాదని, ఆలయ అధికారుల పర్యవేక్షణలోపం, బాధ్యతా రాహిత్యానికి నిదర్శనంగా నిలుస్తుందని అసహనంలో ఉన్నట్లు తెలిసింది. ఇక బాలిక విషయంలో అనుమానం ఉన్న ప్రతి ఒక్కరినీ విచారిస్తున్నట్లు తెలిసింది. మరోవైపు తండ్రి మధు, మామ గంగస్వామి కూడా బంధువులతో కలిసి ఆలయ పరిసరాల్లో బాలిక విషయంలో కనిపించిన వారిని విచారిస్తూ ఎప్పటికప్పుడు పోలీసులతో సమాచారాన్ని పంచుకుంటున్నట్లుగా సమాచారం. ఏది ఏమైనా చిన్నారి కనిపించకపోవడాన్ని పోలీసులు సీరియస్‌గా పరిగణిస్తూ ప్రత్యేక తనిఖీలు చేస్తూనే, ఇందులో మరో కోణమేమైనా దాగి ఉందా..? అనే విషయంలో ఆరా తీస్తున్నట్లు సమాచారం.

అక్రమంగా భూమిని అగ్రిమెంట్ చేసుకున్నారని ఎస్పీకి మహిళ ఫిర్యాదు

చందుర్తి, జనవరి 2: తమ భూమిని అక్రమంగా అగ్రిమెంట్ చేసుకున్నారని ఆరోపిస్తూ చందుర్తికి చెందిన పోశెట్టి వనజ గురువారం ఎస్పీకి ఫిర్యాదు చేసింది. తన భర్త హనుమండ్లకు గ్రామానికి చెందిన రాములు అనే వ్యక్తి పుల్లుగా మద్యం తాగించి తమ సాగు భూమిని అక్రమంగా అగ్రిమెంట్ చేస్తున్నాడని ఆరోపించింది. తన భర్తకు మానసిక పరిస్థితి బాగా లేకపోవడంతో రూ.50 లక్షలు విలువైన భూమిని రూ.14లక్షలకు అగ్రిమెంట్ చేయించుకుని రిజిస్ట్రేషన్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారని వాపోయింది. తమకు న్యాయం చేయాలని, భూమి తమకు దక్కేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నది.

పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య

గంభీరావుపేట, జనవరి 2: మల్లారెడ్డిపేటలో టెన్త్ క్లాస్ విద్యార్థి చింతకింది శివకిషోర్ (16) ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు శివకిషోర్ స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో టెన్త్ చదువుతున్నాడు. స్కూల్లో తోటి విద్యార్థినితో శివకిషోర్ మాట్లాడుతున్నాడని గ్రహించిన గ్రామస్తులు అతడిని కొట్టారు. మనస్తాపం చెందిన విద్యార్థి, ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేస్తున్నాడు. తల్లి సునీత ఫిర్యాదు మేరకు అతడిని కొట్టిన గ్రామస్తులు అంబటి హరిబాబు, కందుకుల నవీన్, గెరిగంటి రాకేష్, కాసారం ప్రవీణ్, సోమారపు శ్రీనివాస్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

కొత్త సొసైటీలు ఏర్పాటు చేయాలి

ఇల్లంతకుంట రూరల్, జనవరి 2: పెద్దలింగాపూర్, కందికట్కూర్ గ్రామాల్లో రెండు సహకార సొసైటీలను ఏర్పాటు చేసేందుకు సహకార శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఇల్లంతకుంట, గాలిపల్లి సొసైటీల చైర్మన్లు, డైరెక్టర్లు విన్నవించారు. గురువారం కరీంనగర్‌లో జరిగిన సహకార సంఘాల చైర్మన్లు , డైరెక్టర్ల సమావేశంలో కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, సహకారశాఖ అధికారులను కోరారు. ఇల్లంతకుంట మండలంలో ప్రస్తుతం 33 గ్రామపంచాయతీలు,15 అనుబంధ గ్రామాలు ఉన్నాయని, ఇందులో ఇల్లంతకుంట సహకార సంఘం పరిధిలో 28 గ్రామాలు, గాలిపల్లి సంఘం పరిధిలో 5 గ్రామాలున్నాయి. పెద్ద మండలం కావడంతో రైతులకు మెరుగైన సేవలందించాలంటే కందికట్కూర్, పెద్దలింగాపూర్ గ్రామాల్లో మరో రెండు సొసైటీలను ఏర్పాటు చేయాలని విన్నవించగా ప్రభుత్వానికి ప్రతిపాదన చేస్తామని సహకార శాఖ అధికారులు, కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు హామీ ఇచ్చినట్లు తెలిసింది.

ఆలయ చైర్మన్‌కు సన్మానం

ఇల్లంతకుంట, జనవరి 2: రేపాక గ్రామానికి చెందిన యాంగ్ల అనిల్ కుమార్ గౌడ్ కరీంనగర్‌లోని అయ్యప్ప దేవాలయ చైర్మన్‌గా గురువారం ప్రమాణ స్వీకారం చేయగా, గ్రామస్తులు పూల మాల వేసి సన్మానించారు. 35 ఏండ్లుగా అయ్యప్ప మాలధారణ చేసుకుంటూ ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తున్న అనిల్ కుమార్‌ను గ్రామస్తులు అభినందించారు. ఇక్కడ నాయకులు కథ మల్లేశం, గూడ బాబు, పోతుగంటి రవీందర్ ఉన్నారు.

క్రీడా దుస్తుల అందజేత

ఇల్లంతకుంట, జనవరి 2: రామోజిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు హెచ్ఎం చెరుకు సుధాకర్ శర్మ గురువారం స్పోర్ట్స్ యూనిఫాంను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేశ్ హాజరయ్యారు. విద్యార్థులకు ఏక రూప దుస్తులు అందించిన హెచ్ఎంను అభినందించారు. ఇక్కడ పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ శోభారాణి, ఉపాధ్యాయులు వేణు, సంపత్, లావణ్య, నిర్మల, ఉర్మిళ ఉన్నారు.

మానాల మున్నూరుకాపు కార్యవర్గం

రుద్రంగి, జనవరి 2: మానాల గ్రామంలోని మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా తిక్క భూమయ్య, ఉపాధ్యక్షుడిగా జక్కు మహేశ్, ప్రధాన కార్యదర్శిగా జక్కు చిన్నారెడ్డి, కోశాధికారిగా గోలి రవి, సలహాదారుడిగా జూల భూమయ్యను ఎన్నుకోవడం జరిగిందని సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు తిక్క భూమయ్య మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా మహిపాల్‌రెడ్డి

కోనరావుపేట, జనవరి 2: కనగర్తి గ్రామంలో వాయుధూత ట్రాక్టర్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడిగా రావులపల్లి మహిపాల్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా వూరడి గంగరాజు, కోశాధికారిగా బుర్ర శేఖర్, కార్యవర్గ సభ్యులుగా అనుపాటి భూంరెడ్డి, జిల్లెల లక్ష్మారెడ్డి, లింగంపల్లి శంకర్, పుట్ట గోపాల్, సగ్గ నరేందర్ రెడ్డి, సోలాపాటి రాజిరెడ్డి, పులి వెంకటి ఎన్నికయ్యారు.

ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

గంభీరావుపేట, జనవరి 2: పదో తరగతి ఫలితాలు తమ భవిష్యత్తుకు కీలక మలుపుగా ఉంటుందని, ఉన్నత లక్ష్యంతో చదువుతూ ధైర్యంగా ముందుకు సాగాలాని ఇంపాక్ట్ ఫౌండేషన్ అధ్యక్షుడు వెంకట్‌రావు సూచించారు. మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 400 మంది పదో తరగతి విద్యార్థులకు ఇంపాక్ట్ వక్తలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకట్‌రావు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు మరో 75 రోజుల వ్యవధిలో ఉన్నందున ఇప్పటి నుంచి ప్రతి సెకను సమయం తమకు అమ్యూలమైనదేనని వారు సూచించారు. పరీక్షలు అంటే భయంగా కాకుండా ధైర్యంగా చదువుకుని పరీక్షలకు హాజరుకావాలన్నారు. పదో తరగతిలో సాధించే ఉత్తమ ఫలితాలే తమ భవిష్యత్తుకు పునాదులుగా నిలుస్తాయన్నారు. ఇక్కడ మండల విద్యాధికారి గంగారాం, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నేవూరి కమలాకర్‌రెడ్డి, ఇంపాక్ట్ వక్తలు తిరుపతి, సాయిబాబు, సుధాకర్, పరుశరాం, తేజశ్విని, రాచర్ల జూనియర్, గాయత్రి డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల పంపిణీ

క్యాలెండర్ అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు అక్రం

సిరిసిల్ల టౌన్, జనవరి 2: సిరిసిల్ల పట్టణంలోని 32వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ సీమా బేగం ఆధ్వర్యంలో స్థానిక వార్డు ప్రజలకు నాయకులు కొత్త సంవత్సర క్యాలెండర్లు, రాజన్న ఆలయ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ అక్రం, గోసికె అనిల్, బేతి కరుణాకర్, పడిగె పోచయ్య, అంజద్, సిఖిందర్, మసూద్, గణేష్, పవన్, మధు, కమల్ పాల్గొన్నారు.

కృష్ణవేణి స్కూల్‌లో న్యూ ఇయర్ వేడుకలు

రుద్రంగి, జనవరి 2: రుద్రంగి కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. గురువారం స్కూల్లో యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ స